
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 28 | జూన్ | 2025 ◆ పేజీలు : 4

## గవర్నర్ దత్తత గ్రామాలకు అభివృద్ధి బాటలు వేయండి

- ప్రిన్సిపల్ సెక్రెటరీ టు గవర్నర్ ఆఫ్ తెలంగాణ దాన కిషోర్



**భద్రాచలం, జూన్ 27, ప్రజాజ్యోతి:** కొండ కోనల్లో నివసించే కొండ రెడ్ల గిరిజనుల సంక్షేమానికి గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాలు పూసు కుంటా, గోగుల పూడి గ్రామాల లోని కొండరెడ్ల గిరిజనుల అభివృద్ధి కొరకు విడుదల చేసిన నిధులు సక్రమంగా వినియోగించి వారి అభి వృద్ధికి బాటలు వేయాలని

మిగతా 2 లో...



# చిన్నారులకు ఆధార్ అప్ డేట్ తప్పనిసరి...

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 27, ప్రజా జ్యోతి:** జిల్లాలో 0–5 సంవత్స రాలలోపు వయ సు గల పిల్లల ఆధార్ నమోదు చేయిం చాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో విద్య,గ్రామీ ణాభివృద్ధి, బ్యాంకు, పంచాయతీ, తపాలా, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మాని టరింగ్ కమిటీ సమావేశం నిర్వహిం చా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని 5 సంవత్సరాలలోపు గల పిల్లలందరి ఆధార్ నమోదు చేయిం చాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో

మిగతా 2 లో...

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం...

### అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎమ్మెల్యే జారే విస్తృత పర్యటన...

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 27, ప్రజాజ్యోతి:** అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం అన్నపురెడ్డిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామ పంచా యతీలలో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు.అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించడమే గాక, ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కార మార్గాలను సూచించారు. పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణము, 200యూనిట్ ఉచిత విద్యుత్తు, 500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, సన్న రకం ధాన్యానికి

మిగతా 2 లో...



## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే



**భద్రాచలం టౌన్, జూన్ 27(ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వా మివారిని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శుక్రవారం దర్శించుకున్నారు. తొలుత ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద పూజలు చేసి గర్భగుడిలో స్వామివారికి పూజలు చేశారు. అర్చకులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఆలయంలోని ఉప ఆలయాలు లక్ష్మీతాయారు

మిగతా 2 లో...

## అందరి సహకారం తోనే... జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చింది

**వార్షికోత్సవ సభలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



**భద్రాచలం ,జూన్ 27,ప్రజాజ్యోతి :** అధికారులు సిబ్బంది అందరం కలిసి మెలసి ఐకమత్యంగా ఉండి ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి పనిచేయడం వలన అనుకున్నది సాధించి ఐ టి డి ఏ కు జాతీ యస్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేశామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు తీసుకొని సంవత్సరం కాలం పూర్తి అయినందున ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది ఏర్పాటుచేసిన వార్షికోత్సవ కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మిగతా 2 లో...

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి...)

అభయాంజనేయస్వామి వార్ల ఆలయాలను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

500 బోనస్ లాంటి పథకాలు ప్రజలకు సుపరిచితంగా అందుతున్నాయని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాల ఫలాలు చేరేలా చర్యలు తీసు కుంటున్నామని, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరిస్తు న్నామన్నారు. ఇంకా దాని నుంచి సమస్యలు ఉంటే అధికారులు వెంటనే వాటిని తను దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రక్రియ వేగంగా జరుగుతుందని ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేస్తుందని ఆయన తెలిపారు అశ్వరావుపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రతి రోజు గ్రామాల్లో పర్యటిస్తూ, ప్రజలతో నేరుగా మమేకం అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అధికారులు, ముఖ్య కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ దత్తత గ్రామాలకు అభివృద్ధి బాటలు వేయండి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రిన్సిపల్ సెక్రెటరీ టు గవర్నర్ ఆఫ్ తెలంగాణ దాన కిషోర్ అన్నారు. శుక్రవారం నాడు తెలంగాణ గవర్నర్ రాజభవన్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటీడీఏ పీవో రాహుల్ తో కొండరెడ్ల గిరిజన గ్రామాలలో కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట మండలం లోని పూసుకుంట, అశ్వరావుపేట మండలంలోని గోగులపూడి గ్రామాలలో కొండ రెడ్ల సంక్షేమానికి 48 లక్షల 17వేల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగిందని వాటిని కేవలం కొండరెడ్ల కుటుంబాలలోని రైతులకు, నిరుద్యోగ యువతీ యువకులకు మరియు గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు వినియోగించాలని అన్నారు. ఇప్పటివరకు రెండు గ్రామాలు కలిపి 11 రకాల పనుల కోసం నిధులు ఖర్చు చేసినట్లు తెలియజేశారని, వాటి పురోగతి, కొండరెడ్ల గిరిజన యువతి యువకులు రైతులు ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నాది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే భద్రాచలం మారుమూల ప్రాంత గిరిజనుల కొరకు ఆరోగ్య పరిరక్షణ పరంగా రెడ్ క్రాస్ సొసైటీకి నిధులు విడుదల చేయడం జరిగిందని వాటిని గిరిజనులకే వినియోగించేలా చూడాలని అన్నారు. నిధులు వృధా కాకుండా తప్పనిసరిగా కొండరెడ్ల గిరిజన కుటుంబాల జీవనోపాధికి ఖర్చు చేయాలని అన్నారు. పూసుకుంట, గోగులపూడి గ్రామాలలో ఉన్న కొండరెడ్ల గ్రామాలలో ఉన్న నిరుద్యోగులకు రెండు టెంట్ హౌస్ లు 10 లక్షల రూపాయలు వ్యయంతో అందించడం జరిగిందని, రైతులకు రెండు పవర్ టిల్లర్లు 20 సోలార్ పంపుసెట్లు, ఫైవ్ కె వి జనరేటర్ గుబ్బల మంగమ్మ దేవస్థానం కు 15 రోజులలో అందిస్తామని, గోగుల పూడి గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులకు వెదురుతో కళాఖండాలు తయారు చేసే తొమ్మిది మిషన్లు, అగరబత్తి మిషన్ ఒకటి, సాంబ్రాణి కప్పుల మిషన్ ఒకటి వర్క్ ఆర్డర్ కోసం ప్రతిపాదనలు పంపామని 15 రోజులలో వాటిని అమరుస్తామని, అంతేకాకుండా ఆ గ్రామాలలోని మహిళలకు తేనెటీగల పెంపకం, అగరబత్తిన తయారీ, వెదురుతో వివిధ రకాల వస్తువుల తయారీ శిక్షణ ఇచ్చి వాటి ఉత్పత్తులు చేయడానికి సౌకర్యం కల్పిస్తున్నామని పిఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా వినోద్



**టేకులపల్లి, జూన్ 27, ప్రజాజ్యోతి:** సేవాలాల్ సేన రాష్ట్ర సోషల్ మీడియా ప్రచార కార్యదర్శిగా మండలంలోని మద్రాస్ తండా గ్రామానికి చెందిన గుగులోత్ వినోద్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలో తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ప్రచార కార్యదర్శిగా సేవాలాల్ సేన వ్యవస్థాపక సంజీవ్ నాయక్,రాష్ట్ర ఇంచార్జీ మాలో సైదా నాయక్ ,రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్లకు కృతజ్ఞతలు తెలిపారు. సేవాలాల్ సేన సంఘం అభివృద్ధి కోసం పాటు పడుతానని తెలిపారు.

# చిన్నారులకు ఆధార్ అప్ డేట్ తప్పనిసరి...

(మొదటి పేజీ తరువాయి...)



ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయాలని, 5 సంవత్సరాలు, 15 సంవ త్సరాలు దాటిన వారు ఆధార్ బయో మెట్రిక్ చేయించుకోవాలని తెలిపారు. ఆధార్ లేని వారిని గుర్తించి నమోదు చేయించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పౌర సేవలు పొందాలంటే ఆధార్ అప్ డేట్ తప్పని సరి అని అన్నారు. ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు, పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్ కార్డులు పొందాలంటే ఆధార్ అప్ డేట్ చేసుకోవాలని సూచించారు.పదేళ్ల క్రితం ఆధార్ పొందిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని పేర్కొన్నారు.అంగన్ వాడీ కేంద్రాలు,హాస్పిటల్, పాఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి వంద శాతం పూర్తి చేసేలా చూడాలని, విద్యా సంస్థలతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని సూచించారు. అప్ డేట్ ప్రక్రియ సంబంధించిన ఆధార్ సేవా కేంద్రాలకు తగిన సూచనలు చేయాలని డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1947, HELP@uidai.net.in ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ నమోదు కేంద్రాలు, ఆధార్ కార్డులపై అభ్యంతరాలు ఉంటే కలెక్టరేట్ ర భవనంలోని ఈ– డిస్ట్రిక్ మేనే జర్ సైదేశ్వరరావు ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజి యన్ యుఐడి అసిస్టెంట్ మేనేజర్ మొహ్మద్ సొభన్, కొత్తగూడెం ఆర్టిఓ మధు, డిప్యూటీ జెడ్ పి సీఈవో చంద్రశేఖర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎల్డిఎం రామ్ రెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,నీలయ్య సెర్ప్ అడిషనల్ డి ఆర్ డిఒ రఘు కుమార్ జిల్లా మీసేవ మేనేజర్ సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డును అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**ఇల్లందు, జూన్ 27, ప్రజాజ్యోతి:** ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డును శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల వాడకంపై రైతులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. రైతులకు మందు కట్టలు అందించే విషయంలో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. రైతులు ఎరువులు వాడకంపై రైతులందరికి సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, గ్రేడ్ 3 సెక్రటరీ నరేష్ కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బానోత్ విజయలక్ష్మి పరామర్శించిన మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్



**పాల్వంచ(రూరల్), జూన్ 27,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రూరల్ మండలంలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మి, భర్త కిషన్ నాయక్ అకాల మరణం చెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్ గురువారం స్వగృహానికి వెళ్లారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి,కిషన్ నాయక్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భూక్యా సీతారాం నాయక్,యాడ్లపల్లి శ్రీనివాస కుమార్, బుడగం రవి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు,రవి రథోట్ ,భూక్యా వెంకట్ నాయక్,దోమల రమేష్, మేకల రామారావు, సేవాలాల్ సేన భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్, దాసరి రమేశ కిషన్ మోర్చా మండల అధ్యక్షులు పాల్వంచ రాజు ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారం తోనే జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చింది

(మొదటి పేజీ తరువాయి...)

మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జేసీగా పనిచేసిన సమయంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి నా సొంతంగా కొన్ని నిర్ణయాలు తీసుకొని కార్యక్రమాలకు రూపొందించి అమలు చేయడం వలన సత్ ఫలితాలు పొందామని,, అదే తరహాలో ఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న దగ్గర నుండి గిరిజన సంక్షేమానికి నా వంతు సేవలు అందించాలని దృక్పథంతో ముఖ్యంగా గిరిజన విద్యపై ప్రత్యేక దృష్టి సారించానని, అందుకు గిరిజన విద్యను పునాది నుండి విద్యార్థులను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, మంచి ఫలితాలు వచ్చాయని అలాగే పదవ తరగతి అయిన తర్వాత గిరిజన విద్యార్థులు వారు అనుకున్నది సాధించడానికి వివిధ శాఖల అధికారులతో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం రూపొందించడం జరిగిందని దాంట్లో కూడా మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. అధికారుల అందరి పర్యవేక్షణ వలన ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలు 100% సాధించడం జరిగిందని, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా మ్యూజియం రూపకల్పన చేయడానికి అందరూ అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది సహకరించడం వలన మ్యూజియం సర్వ సుందరంగా తయారు చేయడం వలన రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. ఇంత గుర్తింపు రావడానికి మనమందరం ప్రణాళిక ప్రకారము పనిచేయడం వలన సాధ్యమైందని అన్నారు. అలాగే కోయ భాష నేటితరం బాలబాలికులకు తెలియజేసే విధంగా కోయ భాషలోనే వివిధ కరపత్రాలు ప్రచురించడం జరిగిందని,ప్రస్తుతం మన ఐటీడీఏకు పూర్వ వైభవం వస్తున్నదని, ప్రస్తుతం గిరిజనుల సంక్షేమంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా సౌర గిరి జల వికాసం, రాజీవ్ యువ వికాసం, గిరిజన మహిళల కొరకు ఇసుక ర్యాంపుల నిర్వహణ వంటి పథకాలు ఐటిడిఏ ద్వారానే అమలవుతున్నాయని అన్నారు. ఈ సంవత్సరం గిరిజన విద్యపై ప్రత్యేక దృష్టి పెడతామని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ అనేది తప్పనిసరిగా పాఠశాలలో అమలు చేస్తున్నామని, ప్రతి గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ప్రతి పాఠశాలల్లో సాంస్కృతి సాంప్రదాయాల పరంగా అదనంగా ఒక పీరియడ్ నిర్వహించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రకాల గ్రూప్ శిక్షణ అందించడానికి ప్రయత్నిస్తున్నామని అలాగే వ్యవసాయం, హార్టికల్చర్ అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఇదే స్ఫూర్తితో అధికారులు సిబ్బంది అందరం కలిసికట్టుగా మన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మన వంతు సహాయ సహకారాలు అందించి ఐటీడీఏకు మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం యూనిట్ అధికారులు సిబ్బంది అందరి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పిఓను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఎస్ ఓ భాస్కర్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, ఏటీడీవో అశోక్ కుమార్, ఏ సీఎంవో రమేష్, డిఎంహెచ్వో భాస్కర్ నాయక్, డి ఎం జి సి సమ్మయ్య, ఏడిఎంహెచ్వో చైతన్య, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ ఐటిడిఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో జిల్లా అభివృద్ధి శూన్యం

- విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- స్థల సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం తగదు
- విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్




**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 27, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు, పాల్వంచకు వచ్చిన సీతారాం నాయక్ శుక్రవారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, జిల్లాలో అన్నివనరులు ఉన్నాఅభివృద్ధి దిశగా ప్రస్తుత ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనితీవ్రస్థాయిలో విమర్శించారు. కొత్తగూడెం జిల్లా పరిశ్రమల పరంగా ఎంతో బలమైనదిగా ఉండేది కేటీపీఎస్, ఎన్ఎండిసి ,ఏపీ స్టీల్ వంటి సంస్థలతో ఓ వెలుగు వెలిగిన పాల్వంచ నేడు వలసల జిల్లా గా అయిపోయిందన్నారు ,ఈ దుస్థితికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఎన్ఎండిసి మూతపడటం, కేటీపీఎస్ ప్లాంట్ కూల్చివేత వంటి నిర్ణయాలే ఇందుకు కారణం," అని ఆయన అన్నారు. ప్రస్తుతం పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. "ఈ ఉమ్మడి జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధిలో మాత్రం ఫలితాలు కనిపించడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా గిరిజనుల ప్రాధాన్యత కలిగిన షెడ్యూల్ ఏరియాలలో పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు సమయంలో సంప్రదింపులు లేకపోవడం తగదన్నారు, కిన్నెరసాని ప్రాజెక్టు పర్యాటక అభివృద్ధి, 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఎంతో అవసరమని , పాల్వంచ విమానాశ్రయ ప్రతిపాదన వంటి అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. "కేంద్ర ప్రభుత్వం విమానాశ్రయానికి సిద్ధంగా ఉంది, కానీ రాష్ట్రం స్థల సేకరణలో జాప్యం చేస్తోంది," అని విమర్శించారు. ఇంకా, కేంద్ర నిధులతో నిర్మిస్తున్న ఇళ్లను 'ఇందిరమ్మ ఇళ్లుగా' మళ్లీ పేరుమార్చి, కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించడం దారుణమని మండిపడ్డారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలు భూక్యా సీతారాం నాయక్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, బుడగం రవి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల రమేష్, రవి రాథోడ్, దున్నపోతుల రాజు, దాసరి రమేష్, భూక్యా వెంకట్, మేకల రామారావు, బానోత్ వెంకటేశ్వర్లు, వీరన్న, గిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో డే బై డే - డ్రై డే కార్యక్రమాలు

- సీజనల్ వ్యాధులపై సలహాలు, సూచనలు
- డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ రేవంత్



**ఆళ్ళపల్లి, జూన్ 27, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని మర్కోడు గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో ఆళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి రేవంత్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, నిల్వ నీరు, మురికి నీరు ఉండకుండా, ప్రజలు వర్షాకాలంలో తీసుకోవలసిన తగు జాగ్రత్తలు సూచించి, డే బై డే – డ్రై డే కార్యక్రమం గురించి వివరించారు. అనంతరం వైద్య శిభిరం ఏర్పాటు చేసి, వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందించారు. మండల కేంద్రంలో వైద్యధికారిణి సంఘమిత్ర ఆధ్వర్యంలో డే బై డే – డ్రై డే లో భాగంగా స్థానిక ప్రజలకు పరిశుభ్రత, తదితర అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో హెచ్వీ వి రమాదేవి, ఎంపీడీవో, ఎంపీవో, ఎస్ యూ వో, కిషన్, నరేష్, సావిత్రి, రేవతి, సిబ్బంది సులోచన, ఆశా వర్కర్లు సీత, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి చట్టాలకు తూట్లు

- పెసా చట్టాలను పాతరేసి 1000 కోట్ల ఇసుక అక్రమాలు
- కొందరు ఆదివాసీ ప్రజలు లబ్ది పొందుతే సరిపోతుందా?
- మెజారిటీ ఆదివాసీ ప్రజల అభివృద్ధి సంగతేంటి?
- పర్యావరణ విధ్వంసం చేసి, ఆదివాసీ చట్టాలను పారద్రోలే కుట్రలు మానుకోవాలి
- మంత్రి సీతక్క గోదావరి పరివాహక ప్రాంతంలో పర్యటించాలి
- ఇసుక ర్యాంప్ లో ఉపాధికి దూరమైన ప్రజల గోడు వినాలి
- ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు



**చర్ల, జూన్ 27, ప్రజాజ్యోతి:** ఆదివాసీ ప్రజల జీవన మనుగడకు కీలకమైన ఆదివాసీ చట్టాలను పాతరేసి ఇసుక అక్రమాలకు తెరలేపిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తగిన బుద్ధి చెప్పాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు డిమాండ్ చేశారు. ఆదివాసీ చట్టాలను సమాది చేసి షెడ్యూల్డ్ ట్రైబల్ (ఎస్టి) నియోజకవర్గాన్ని జనరల్ చేసే కుట్ర జరుగుతోందని పత్రికా ప్రకటన ద్వారా ఆరోపించారు. అందులో భాగంగానే పెసా గ్రామసభలు, పెసా కమిటీలను, 1/70, ఎల్టిఆర్ చట్టాలను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఆదివాసీ సంపద అయిన ఇసుకను ఆంధ్రా కాంట్రాక్టర్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టబెట్టిందని, అందులో బాగంగానే 1000 కోట్ల రూపాయల ఇసుక అక్రమాలు చర్ల మండలంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆదివాసీ సమాజం ఈ విషయాన్ని నిశితంగా గమనించాలని కోరారు.1000 మన జేబులో పెట్టి 10000 వేలు రైజింగ్ కాంట్రాక్టర్ ముసుగులో ఉన్న వ్యక్తులు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇందుకు కొందరి ఆదివాసీ ప్రజల అభివృద్ధిని చూపెడుతూ అందరి అభివృద్ధిగా చిత్రికరిస్తున్నారని పేర్కొన్నారు.

### –మంత్రి సీతక్క గోదావరి పరివాహక ప్రాంతంలో పర్యటించాలి

ఆదివాసీ ఆడబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రి ములుగు ఎమ్మెల్యే సీతక్క గోదావరి పరివాహక ప్రాంతంలో పర్యటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ చట్టాలు ఏ రకంగా విధ్వంసం అవుతున్నాయో కనులారా వీక్షించవచ్చని, ఆదివాసీ సమాజం గోడు వీనే అదృష్టం సైతం వరిస్తుందని పేర్కొన్నారు. లేదంటే ఆదివాసీ ప్రజలకు అన్యాయం చేసిన వ్యక్తిగా మిగిలి పోవాల్సి వస్తుందని అన్నారు. త్వరలోనే ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రంలో గల ఆదివాసీ ఎమ్మెల్యేలను కలిసి భద్రాచలం నియోజకవర్గంలో జరుగుతున్న ఆదివాసీ చట్టాల ఉల్లంఘన గురించి వివరిస్తామని తదనంతరం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరిస్తామని వెల్లడించారు.

# బోడు మండలం చేయాలని మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేత



**టేకుల ప ల్లి, జూన్2 7 , ప్రజాజ్యోతి:** మండలంలోని బోడు గ్రామం,చుట్టుపక్కల 12 గ్రామ ప ంచాయ తీల ను అనుసంధానం చేసుకొని బోడు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని బోడు 12 గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలన్న, రైతులు భూమి పట్టా ధ్రువీకరణ పత్రం తీసుకోవాలన్న టేకులపల్లి వెళ్లి తీసుకోవాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని వారు తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో కొత్త మండలాలుగా ఏర్పాటు చేసినప్పుడు బోడు విషయంలో అన్యాయం జరిగిందని వారు తెలిపారు. బోడు మండలం కేంద్రంగా ఏర్పాటుకు ఆర్డీవో కు, ఎంపీడీవో, తాసిల్దార్, జడ్పిటిసి, ఎంపీపీ లకు వినతి పత్రాలు చాలాసార్లు అందజేయడం జరిగింది. ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేసిన తర్వాత, ఆ సమయంలో బోర్డు మండలానికి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఏర్పాటు చేయకుండా మాకు అన్యాయం చేశారు. మరల బోడు మండల కేంద్రంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చొరవ చూపించి బోడు మండలంలో ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# సిద్ధార్థ నేచర్ క్యూర్ సెంటర్ ప్రారంభం

**ఇల్లందు, జూన్ 27, ప్రజాజ్యోతి:** నేడు పట్టణంలో మార్కెట్ యార్డు సమీపంలో ఏర్పాటు చేసిన సిద్ధార్థ నేచర్ క్యూర్ అండ్ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్యే కనకయ్య ప్రారంభించనున్నట్లు ఆక్యుపంక్చర్ థేరపిస్టు లింగాల వెంకన్న శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ప్రముఖ దంత వైద్యులు డా. రవికుమార్, రిటైర్డ్ అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సీతారాములు, రచయిత, డాక్టరేట్ అవార్డు గ్రహీత కొమిరె వెంకన్న లు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఆహారపు అలవాట్లలో మార్పులు తెస్తూ మానవ జీవితాన్ని ప్రకృతికి దగ్గర చేస్తూ నేచురోపతి ఆక్యుపంక్చర్ వైద్య విధానం ద్వారా స్వల్ప దీర్ఘకాలిక వ్యాధులను చేయనున్నట్లు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని పొందే అవకాశం ఈ సెంటర్ ద్వారా ఉందని తెలిపారు. మనం అనేకరకాల ఆహారాల లతో రోజుకు రోజుకు రోగాల బారిన పడుతున్నామన్నారు. విచిత్రమైన జబ్బులు మనిషి మనిగడలకు ప్రశ్నార్థంగా మారుతున్నాయని, ఆహారపు అలవాట్లలో మార్పు రావాలని, అలాంటి మార్పు కోసమే సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రాలు ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు.



## డిగ్రీ 6వ సెమిస్టర్ ఫలితాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రేడ్ ల సునామి





**భద్రాచలం టౌన్, జూన్ 27(ప్రజాజ్యోతి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిన్న విడుదల చేసిన కేయూ 6వ సెమిస్టర్ ఫలితాలలో అత్యధిక గ్రేడ్లు అత్యధిక ఉత్తీర్ణతా శాతంతో ఫలితాల హోరు , మార్కుల జోరుతో డివిజన్లోనే అగ్రగామిగా నిలిచిందనీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ అన్నారు. శుక్రవారం నాడు అత్యుత్తమ గ్రేడులు సాధించిన బిఎస్సి ఎం సిసియస్ హరిహరన్ 8.75, బీఎస్సీ లైఫ్ సైన్స్ ఏ అరుణకుమారి 8.70, బీకాం ఎస్ కే యాసిన్ ,8.41,బిఎ బి రోహిణి 7.9, గ్రేడ్ పాయింట్లు సాధించినారనీ, అంతేకాక ఇటీవల నిర్వహించిన ఏపీ పీజీ సెట్ లో కళాశాల విద్యార్థిని వి. లహరి సెరికల్చర్ లో స్టేట్ 6వ ర్యాంక్ అలాగే తెలుగు సబ్జెక్టులో జె. మాధురి స్టేట్ 36 ర్యాంక్ సాధించి కళాశాలకు వన్నెతెచ్చినారనీ, ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను ప్రిన్సిపల్,అధ్యాపక బృందం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భక్తరామదాసు ట్రస్టు ఆధ్వర్యంలో రామభక్తులు భద్రగిరి ప్రదక్షిణ



**భద్రాచలం టౌన్,జూన్ 27(ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి జన్మనక్షత్రం పునర్వసు పురస్కరించుకుని కొత్తగూడెం భక్త రామదాసు ట్రస్టు నిర్వాహకులు, భక్తరామదాసు పదవతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం భక్తబృందం భద్రగిరి ప్రదక్షిణను వైభవంగా నిర్వహించారు. శ్రీరాముని జన్మనక్షత్రం పునర్వసు నక్షత్రం నాడు శ్రీసీతారామచంద్రస్వామిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని, ఆలయంలో భద్ర మహర్షిపై వేంచేసిన స్వామివారి పాదాలకు ప్రదక్షిణ చేయడానికి వీలుకాదు కనుక పునర్వసు నాడు ఆలయం చుట్టూ ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ గిరిప్రదక్షిణలో ఆలయ ఈవో రమాదేవితో పాటు ఆలయ స్థానాచార్యులు స్థలశాయి, వేదపండితులు మురళీకృష్ణమాచార్యులు భక్తులకు ప్రత్యేక దర్శనం, ప్రసాదాలు ఏర్పాటు చేసి సహకరించారని కంచర్ల వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రావణ్ కుమార్, సీసీ శ్రీనివాసరెడ్డి, ఆలయ ఇన్చార్జ సాయిబాబా, అధర్వణ వేదపండితులు గుదిమెళ్ల మురళీకృష్ణమాచార్యులు, చక్రా సిమెంట్ అధినేత నేత్రగంటి కృష్ణమోహన్, శ్రీరామదాసు, భజన మండలి నిర్వాహకులు తిరుపతి రామదాసు, ముక్తీశ్వర్, విజయవాడ భజనమండలి సభ్యులు, రామభక్తులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ



**భద్రాచలం టౌన్, జూన్ 27 ( ప్రజాజ్యోతి) :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన స్వర్వాంగ స్వర్ణకవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మూర్తులకు బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

# గోదావరి వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ముంపు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలి
- భద్రాచలం ఆర్డీవో దామోదర్రావు



**భద్రాచలం, జూన్ 27,ప్రజాజ్యోతి :** గత ఏడాది వచ్చిన గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ముంపు ప్రాంతాల్లో రాబోయే వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్రావు అన్నారు. శుక్రవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గోదావరి వరదల వల్ల ముంపునకు గురయ్యే ఏజెన్సీ మండలాల్లోని గ్రామాల్లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల గురించి శాఖల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి ఏడాది వరదల తాకిడి అధికంగా ఉంటున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపు ప్రాంత గ్రామాలను గతంలో మాదిరిగా గుర్తించి వారికి సంబంధించిన పునరావాస కేంద్రాలను అప్పటికప్పుడు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రధానంగా ఏడు ముంపు మండలాల గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో ఎక్కడెక్కడ పునారావాస కేంద్రాలను ఏర్పాటు చేశారో అదే మాదిరిగా ఇప్పుడు కూడా గుర్తించాలన్నారు. ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై దృష్టి సారించాలన్నారు. గోదావరి పరివాహకప్రాంతంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలని, వరదల సమయంలో ఉద్యోగులు ఎవరు అనుమతి లేకుండా ముందస్తు సెలవులుతీసుకోవద్దన్నారు. గతంలో మాదిరిగా సమిష్టిగా పనిచేసి వరదలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వరదల సమయంలోఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో మంచినీరు, ఆహారం, మందులు తదితర వాటిని అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆయా శాఖలు అప్పగించినవిధులను వరదల సమయంలో సమర్ధవంతంగా నిర్వర్తించి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలన్నారు. అన్నిశాఖలు అప్రమత్తంగా ఉంటూగోదావరి వరదలను సమర్ధవంతంగా ఎదుర్కొనేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్ఎసీ రవీంద్రనాథ్, జిల్లా,డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## టేకులపల్లి లో ఏటీఎం కార్డు చోరీ



**టేకులపల్లి, జూన్ 27,ప్రజాజ్యోతి :** గుర్తు తెలియని వ్యక్తి ఏటీఎం కార్డు చోరీ చేసి,ఆ కార్డు నుంచి 31,000 డ్రా చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు బాలకృష్ణ మొబైల్ షాప్ లో పనిచేస్తున్న పూనెం సూర్య తేజ కి ఏటీఎం కార్డు ఇచ్చి టేకులపల్లి ఎస్బిఐ బ్యాంకు వద్ద ఉన్నటువంటి ఏటీఎంలో డబ్బులు డ్రా చేసుకుని రమ్మని పంపించగా అతని వద్ద నుంచి గుర్తుతెలియని వ్యక్తి ఏటీఎంను చోరీ చేసుకుని వెళ్లిపోయాడు అని వారు తెలిపారు. వారు బయటకు వచ్చి ఆ వ్యక్తిని వెతకగా ఆ చుట్టుపక్కల ప్రదేశాలలో ఎక్కడ ఆవుపడలేదు అని వారు తెలిపారు. ఆ ఏటీఎం కార్డు నుంచి కొద్దిసేపటి తర్వాత 31వేల రూపాయలు విత్ డ్రా చేసినట్టు మెసేజ్ వచ్చినట్టు వారు తెలిపారు. అనంతరం టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో యదలపల్లి బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అలకుంట రాజేందర్ తెలిపారు.

## పర్ణశాల రామయ్యకు వెండి కవచాలు అందజేత



**భద్రాచలం టౌన్,జూన్ 27(ప్రజాజ్యోతి):** పర్ణశాల శ్రీసీతారామచంద్ర స్వామి మూలమూర్తులకు నెల్లూరుకు చెందిన సంతోష్కుమార్రెడ్డి, సాహిత్య దంపతులు రూ.12లక్షల విలువైన 9 కిలోల వెండితో తయారుచేసిన కవచాలను భద్రాచలం రామాలయంలో ఏఈవో శ్రావణ్కుమార్కు శుక్రవారం అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సాయిబాబా, వైదిక బృందం పాల్గొన్నారు.

# పరిశుభ్రతను పాటించండి

- వర్షాకాలంలో తడిస్తే జలుబు దగ్గు వచ్చే అవకాశం ఉంది
- నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.. రాందాస్ వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి

**అశ్వారావుపేట, జూన్ 27, ప్రజాజ్యోతి:** ఆశ్రమ పాఠశాలలో గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తూ పౌష్టిక ఆహారం తీసుకోవాలని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాందాస్ అన్నారు. శుక్రవారం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల, బాలుర గురుకులపాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమపాఠశాల, బీసీ బాలుర వసతి గృహం, ముస్లిం మైనారిటీ పాఠశాల కళాశాల, ఎస్టీ బాలుర, ఎస్సీ బాలుర వసతి గృహాల్లో వైద్యాధికారి రాందాస్ ఆధ్వర్యంలో వైద్య బృందం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, దోమలమందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ రాందాస్ మాట్లాడుతూ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరంతో ఉన్నవారికి రాడికల్ చికిత్సలు చేశారు ఎవరికీ మలేరియా నిర్ధారణ కాకపోవడంతో అవసరమైన మందులు అందించారు జ్వరంతో ఉన్న ఇద్దరు విద్యార్థులకు మలేరియా డెంగ్యూ టెస్ట్ నిర్వహించిన నిర్వహించగా వారికి నెగటివ్ ఫలితాలు వచ్చాయన్నారు. విద్యార్థులు వర్షాకాలంలో తడిస్తే జలుబు, దగ్గు వచ్చే అవకాశం ఉందని జాగ్రత్తగా ఉండాలన్నారు. అపరిశుభ్రమైన ఆహారాన్ని వీధుల్లో తీసుకోవద్దని సీజనల్ లో వచ్చే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ ప్రసాద్, గోపాల్, సతీష్, స్టాఫ్ నర్స్ లు ఆశా కార్యకర్తలు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



